క్లుప్తంగా

బోరు పనులు ప్రారంభం



బోరు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ హనుమంతరావు

జి.మాడుగుల: సొలభం పంచాయతీ కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ ఐసరం హనుమంతరావు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. స్థానిక సమస్యలపై చర్చించారు. గ్రామంలో ప్రజావసర పనులు గుర్తించారు. అనంతరం సొలభం కాలనీ గ్రామంలో మండల పరిషత్ నిధులతో చేపడుతున్న బోరుబావి పనులను ఆయన ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, వార్డు నెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ లబ్ధిదారులకు వ్యవసాయ రుణాలు



మాట్లాడుతున్న పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని సొసైటీ బ్యాంకులో శుక్రవారం ఆర్వోఎఫ్ఆర్ పట్టా లబ్ధిదారులతో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్వోఎఫ్ఆర్ పట్టా లబ్ధిదారులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. కొత్తగా అర్హులైన లబ్ధిదారులు రూ.600 చెల్లించి, పీఏసీఎస్‌లో సభ్యత్వం పొందవచ్చన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఆధార్, పాన్‌కార్డు, పట్టా జెరాక్స్‌తో పాటు ఆరు పాస్‌పోర్టు సైజు ఫోటోలతో దరఖాస్తు చేసుకొని కార్యాలయం అందజేయాలని సూచించారు. సీఈవో అభిన్న, వైస్ ఎంపీపీ రామన్న తదితరులు పాల్గొన్నారు.

బీమా పరిహారం అందజేత



బీమా చెక్కును బాధితురాలు కళ్యాణికి అందజేస్తున్న పార్టీ కన్వీనర్ చంద్రపతి

జి.మాడుగుల: గడుతూరు పంచాయతీ కేంద్రంలో ఈ నెల3న అనారోగ్యంతో మృతి చెందిన కొండపల్లి బాలయ్య కుటుంబానికి తక్షణ సాయంగా వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.10వేల చెక్కును వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కుమ్మరి చంద్రపతి శుక్రవారం అందజేశారు. ఈ మేరకు మృతుడి భార్య (నామినీ) కొండపల్లి కళ్యాణికి ఆయన అందించారు. కె.సతీష్, కె.సూర్య తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి



రోడ్డు పనులు పరిశీలిస్తున్న మండల ఇంజినీరింగ్ అధికారి మాణిక్యం

జి.మాడుగుల: మండలంలో బొయితిలి పంచాయతీ మండిభ నుంచి పూతికమెట్ట గ్రామాల మధ్య మట్టి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మండల ఇంజినీరింగ్ అధికారి ఎస్ మాణిక్యం తెలిపారు. మండిభ-మడతకొండ, పూతికమెట్ట గ్రామాల మధ్య మట్టి రోడ్డు నిర్మాణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణదారులకు ఏఈ మాణిక్యం పలు సూచనలు చేశారు. సర్పంచ్ మాలన్న, ఎంపీటీసీ సభ్యుడు అప్పలరాజు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు

నేడు ఎమ్మెల్యే పర్యటన

వై.రామవరం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శనివారం పర్యటించనున్నట్టు ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పి.యర్రగొండ ఏకలవ్య పాఠశాలలో నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం దాలిపాడు సచివాలయం పరిధిలోని గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తప్పని సరిగా హాజరుకావాలని వారు కోరారు

పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు



ఆర్.కంఠారంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, పక్కన ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు



గొలుగొండలో ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

కొయ్యూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. రేవళ్ల పంచాయతీలో ఆర్.కంఠారం, శాంతినగరం, నిమ్మలపాలెం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమెకు గ్రామ మహిళలు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇచ్చి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు.

కంఠారంలో విద్యుత్ తీగలు కిందకు వేలాడి ఉండడంతో వాటిని సరిచేయాలని ఆమె ఈపీడీసీఎల్ ఏఈని ఆదేశించారు. గ్రామస్తులు సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఆమె స్పందించి సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా పాడేరు నుంచి గంగవరం వరకు బస్సు సర్వీసును జెండా ఊపి పునఃప్రారంభించారు. బస్సు మంప నుంచి గంగవరం వరకు పొడిగించారు. ఈ సందర్భంగా చింతపల్లి జెడ్పీటీసీ బాలయ్యతో పాటు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, గాడి సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు బాబులు, చింతపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, వైస్ ఎంపీపీలు వెంకటరమణ, నూకాలు, సూరిబాబు, శేఖర్, సుధాకర్, సావిత్రి, ఎంపీడీవో మేరీ రోజ్, ఏఈలు విశ్వతేజ, రామకృష్ణ, ఎంఈవో బోడం నాయుడు, ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: గిరిజన గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని కుంతర్ల పంచాయతీ పరిధిలోని కుంతుర్ల, గొలుగొండ, బైతిన్ లంకా గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 284 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. గ్రామాల్లో ఆదివాసీలు ఎమ్మెల్యేకు గిరిజన సంప్రదాయంతో ఘన స్వాగతం పలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. గిరిజన ప్రాంతాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, శివారు గ్రామాల్లో కూడా మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. గొలుగొండ గ్రామం వరకు తారురోడ్డు నిర్మించామని, పక్కా గృహాలు మంజూరు చేశామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, వైస్ ఎంపీపీ రాజుబాబు. అధికారులు, సర్పంచ్ కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సురేష్‌కుమార్, ఎంపీటీసీ కోరాబు జ్యోతి, నాయకులు సూరయ్య, గంగాభవానీ, కనకరాజు,అప్పారావు, బాలరాజు, రామన్న, అప్పారావు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ బాబూరావు, నేతలు

ముంచంగిపుట్టు: పెదగూడ పంచాయతీ వెచ్చంగిపుట్టు, జర్రిపాడు, గుత్తుమాల్దా గ్రామాలను కలుపుతూ చేపడుతున్న రోడ్డు పనులను సర్పంచ్ బాబూరావు, ఎంపీటీసీ గణపతి, నాయకులు దాసు, సతీష్, కేశవరావు తదితరులు శుక్రవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రత్యేక చొరవతో శివారు గ్రామాల్లో రోడ్ల మంజూరుకు కృషి చేస్తున్నారన్నారు. నాణ్యత పాటించి, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బేసు, దాత సురేష్‌కుమార్

హుకుంపేట: మండలంలోని తీగలవలస పంచాయతీ కామయ్యపేట, రాతులపుట్టు, డి.కామయ్యపేట, డి.గరుడాపల్లి గ్రామాల్లో డాక్టర్ వైఎస్సార్, టీఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సర్పంచ్ పాంగి బేసు శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ట్రస్టు సేవలను కొనియాడారు. ట్రస్టు వ్యవస్థాపకుడు, పార్టీ అరకు పార్లమెంట్ విద్యార్థి విభాగ అధ్యక్షుడు తెడబారికి సురేష్‌కుమార్, నాయకులు రామారావు, శంకర్, దేవరాజు, కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ



డైరీలను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో జమాల్‌బాషా, ఏడీఎంహెచ్‌వో లీలాప్రసాద్

సాక్షి, పాడేరు: జిల్లా వైద్య ఉద్యోగుల సంఘం రూపొందించిన డైరీలను శుక్రవారం డీఎంహెచ్‌వో డాక్టర్ జమాల్ బాషా, ఏడీఎంహెచ్‌వో డాక్టర్ లీలా ప్రసాద్ ఆవిష్కరించారు. అన్ని వైద్య ఆరోగ్య కార్యక్రమాలు, విధి నిర్వహణ, ఉద్యోగుల సమాచారం డైరీలలో ఉండడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. వైద్య ఉద్యోగుల సంఘం నేతలు నాగరాజు, లక్ష్మణరావు, భూపతిరాజు, మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు



తహసీల్దార్ రాంబాయిను సన్మానిస్తున్న సిబ్బంది

అనంతగిరి: మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ పాత్రుడు ఆధ్వర్యంలో వీఆర్వోలు, తదితరులు తహసీల్దార్ రాంబాయి వీడ్కోలు సభను శుక్రవారం నిర్వహించారు. తహసీల్దార్ రాంబాయిను ఘనంగా సత్కరించారు. మండల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. శంకరరావు, రాజేశ్వరీ, విజయమణి, గంగమ్మ పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ



దాలిపాడులో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



గాంధీనగరంలో ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంఈవో నాగభూషణం

జి.మాడుగుల: మండలంలోని గాంధీనగరంలోని గిరిజన సంక్షేమ బాలిక ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంఈవో కె.నాగభూషణం, ఎంపీటీసీ సభ్యురాలు మత్స్యరాస విజయకుమారి, సర్పంచ్ కిముడు రాంబాబు శుక్రవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక విద్యను అందించటానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, ఇందులో భాగంగా ట్యాబ్‌లు పంపిణీ చేశారన్నారు. పీఏసీఎస్ చైర్మన్ సుర్మని మత్స్యకొండంనాయుడు, హెచ్‌ఎం పి సుబ్రమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు అడపా బాబూరావు, శ్రీను, హేమచందర్ సీఆర్పీ వీరబద్రమ్మ, బి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని దాలిపాడు గ్రామ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం ముర్ల నాగలక్ష్మి, వార్డెన్ మంగాయమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి విద్యార్థులు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విద్యపై అవగాహన పెంచుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ విశ్వమ్మ, ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, సర్పంచ్ వెంకాయమ్మ, నాయకులు త్రిమూర్తులు, కనకరాజు, భారతిబాబు, బాబి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

వీఆర్ పురం: రైతులందరూ గడువు లోగా ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏవో ఎన్.రఘుకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్, సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్‌లను సంప్రదించి, ఈ ప్రక్రియ చేయించుకోవాలని సూచించారు.

గ్రామాల్లో కొత్త పింఛన్ల పంపిణీ



పెదబిడ్డలోని పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ పెంటమ్మ



ముంచంగిపుట్టులో థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులతో హర్షం వ్యక్తం చేస్తున్న పింఛన్‌దారులు



పాడేరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీలు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు

సాక్షి,పాడేరు: జిల్లా వ్యాప్తంగా కొత్త పింఛన్ల పంపిణీ జోరుగా సాగుతోంది. పింఛన్ల పెంపుతో పాటు కొత్త పింఛన్లు మంజూరు చేయడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పలు ప్రాంతాల్లో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమాల్లో పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ సొమ్ము పేదలకు ఎంతో ఆర్థిక భరోసా ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా పింఛన్ సొమ్ము పెంచుతున్నారన్నారు. పింఛన్ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాడేరులో ఎంపీటీసీలు చిట్టమ్మ, ఉషారాణి, సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ రామునాయుడు, పంచాయతీ ఈవో కృష్ణారావు కొత్త పింఛన్ల పంపిణీ చేశారు.

అనంతగిరి: మండలంలోని పెద్దబిడ్డ పంచాయతీలో ఎంపీపీ శెట్టి నీలవేణి కొత్త పింఛన్లను అందజేశారు.మేడపర్తి జంక్షన్ పెదబిడ్డ వరకు జరుగుతున్న రహదారి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. మాజీ సర్పంచ్ స్వామి, నాయకులు చిన్నారావు, రాము, నాయుడు, ప్రసాద్, కార్యదర్శి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ తదితరులు కొత్త పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులతో హర్షం వ్యక్తం చేశారు. ఎంపీడీవో రమేష్, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్‌లు రమేష్, నరసింగరావు, భాగ్యవతి, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మీ, నోట్బ్స్, నేతలు సురేష్, పద్మారావు, దాసు, పులిరాజు, జయదేవ్, రాంప్రసాద్, సుందరావు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: సాడేకు సచివాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మత్స్యరాస విజయకుమారి, సర్పంచ్ రాంబాబు, పీఏసీఎస్ చైర్మన్ మత్స్యకొండంనాయుడు తదితరులు కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. నాయకులు చిట్టిబాబు, వరలక్ష్మి, శ్రీను, హేమచందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని అమీనాబాద్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కించు వెంకటలక్ష్మి తదితరులు కొత్త పింఛన్లు అందజేశారు. ఎంపీటీసీ సభ్యురాలు రాజేశ్వరి, మాజీ సర్పంచ్ జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సాడేకులో పింఛన్ అందిస్తున్న ఎంపీటీసీ విజయకుమారి, సర్పంచ్ రాంబాబు



అమీనాబాద్‌లో పింఛన్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఉపాధి పనులకు సామాజిక తనిఖీ



చెరకుంపాలెంలో గ్రామసభ

రాజవొమ్మంగి: చెరకుంపాలెంలో 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన రూ.1.20 కోట్ల విలువైన ఉపాధి పనులకు సామాజిక తనిఖీ పూర్తయినట్టు డీఆర్పీ అశోక్‌కుమార్ తెలిపారు. సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన రెండు రోజులుగా జరుగుతున్న ఉపాధి గ్రామసభలు శుక్రవారం ముగిశాయి. ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలోని 350 జాబ్‌కార్డులకు చెందిన మస్టర్లను ఆడిటర్లు పరిశీలించారు. అభ్యంతరాలను అడిగి తెలుసుకొన్నారు. పంచాయతీలో ఉపాధి, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో పనులు జరిగినట్లు గుర్తించారు. రికార్డులు అన్ని సక్రమంగా ఉన్నట్టు నిర్ధారణకు వచ్చారు. అబ్జర్వర్ తాత బ్బాయిదొర, ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారావు, ఎస్ఆర్పీ రాజేంద్రరావు, డీఆర్పీ అశోక్‌కుమార్, ఏపీఓ సురేష్‌కుమార్, కార్యదర్శి నాగూర్, ఈసీ రాంప్రసాద్, ఈసీ శ్రీనివాస్‌రెడ్డి, టీఏ సుబ్బారెడ్డి, ఎఫ్ఏ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పుష్యపౌర్ణమి పూజలు



శాకాంబరీదేవి అలంకారంలో పూజలందుకున్న దుర్గాభవానీ అమ్మవారు

అడ్డతీగల: స్థానిక పవనగిరి క్షేత్రంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో పుష్యపౌర్ణమి పూజలు నిర్వహించారు. పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. క్షేత్రంలోని శివాలయంలోనికి ఉత్తర ద్వారం నుంచి ప్రవేశించి ఆరాధించారు. శివలింగానికి అన్నాభిషేకం, బిళ్వార్చన నిర్వహించారు. గిరి దుర్గాభవాని అమ్మవారిని శాకాంబరీదేవిగా అలంకరించి, కుంకుమ పూజ చేశారు. మానసాదేవి అమ్మవారికి పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించి, అర్చన, దీపారాధన నిర్వహించారు. అమ్మవారికి పూజించిన నాణెలను శనివారం భక్తులకు అందజేస్తామని వెంకటరామయ్య చెప్పారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

పొగరాని పొయ్యిల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

చింతపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం వెయ్యి మంది గిరిజనులకు రోటరీ సంస్థ ప్రతినిధులు పొగరాని పొయ్యిలు పంపిణీ చేశారు. స్థానిక డిగ్రీ కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో రేషన్ కార్డులు కలిగిన గిరిజనులకు పొయ్యిలను పంపిణీ చేశారు. పొగ రహిత పొయ్యిల వలన కాలుష్యాన్ని కాపాడుకోవచ్చని ప్రోగ్రాం చైర్మన్ సత్యనారాయణ తెలిపారు. గిరిజనులకు సేవ చేయడం కోసం అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రియాంక, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



జీకేవీధిలో వైద్యారోగ్యశాఖ సిబ్బందితో సమావేశమైన ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



కూనవరంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవోలు

గూడెంకొత్తవీధి: మండల పరిషత్ కార్యాలయంలో ఏఎన్ఎంలు, వైద్యారోగ్యశాఖ సిబ్బందితో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా రక్తహీనత, దృష్టి, చర్మ సంబంధిత సమస్యలుంటే గుర్తించి, తక్షణమే వైద్య సేవలందించాలన్నారు. గ్రామాల్లో హైరిస్క్ ఉన్న గర్భిణులను ఆస్పత్రులకు తరలించాలని సూచించారు.

విద్యాభివృద్ధికి అంకితం కావాలి

కూనవరం: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను కూనవరం ఇన్‌చార్జి ఎంపీడీవో ఫణీంద్రకుమార్, చింతూరు ఎంపీడీవో రవిబాబు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి అంకితం కావాలన్నారు. సంఘం నేతలు అనిల్, జితేంద్ర, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వంతాలగుమ్మిలో తాగునీటి పథకం ప్రారంభం





చీరలు, బిందెలతో స్వాగత ద్వారాల అలంకరణ



తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న గ్రామస్తులు

సాక్షి,పాడేరు: గుత్తులపుట్టు పంచాయతీలోని కొండకుమ్మర్లు నివసిస్తున్న వంతాలగుమ్మి గ్రామంలోని నాలుగు వీధులకు సత్యసాయి సేవా సంస్థ రూ.3.50లక్షల వ్యయంతో సురక్షిత తాగునీటి పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. గ్రామస్తులు థింసా నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు చీరలతో ఊరంతా అలంకరించారు. స్వాగత ద్వారాలకు పందిరి మాదిరిగా చీరలను కట్టడంతో ప్రత్యేక ఆకర్షణగా కనిపించాయి. ఇందుకు సుమారు 600 చీరెలతో అలంకరించారు. ఇత్తడి,స్టీల్ బిందెల అలంకరణ కూడా ఆకట్టుకుంది. సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు కె.గణేష్, సేవాదళ్ సమన్వయకర్త బి.ప్రతాప్‌కుమార్, వాటర్ ప్రాజెక్టు ఇన్‌చార్జి కె.వి.ఎస్.మూర్తి తదితరులు సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు జరిపారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

పాడేరు జర్నలిస్ట్ ఫోరం ఏర్పాటు

సాక్షి, పాడేరు: మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో సీనియర్ జర్నలిస్టులు జి.వెంకటేశ్వరరావు, కె.ప్రభుదాస్, బి.నాగరాజుల ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పాడేరు జర్నలిస్ట్ ఫోరంను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఫోరం కన్వీనర్లుగా పి.సత్యనారాయణ, పి.డి.చక్రవర్తిలను ఎన్నుకున్నారు. కార్యవర్గంలో ఎస్.మోద కొండబాబు, గురునాథ్, శ్రీనివాస్, జ్ఞానప్రకాష్, హరి, మహేష్ తదితరులున్నారు.

మిరప రైతులకు సూచనలు

ఎటపాక: గుండాల, నెల్లిపాక, కాపవరం గ్రామాల్లో పందిరి మామిడి కేవికే శాస్త్రవేత్త చిట్టిబాబు, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రమేష్‌కుమార్ శుక్రవారం పర్యటించి, మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మిర్చి తోటలకు తామరపురుగు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు.

రేపు పశు వైద్య శిబిరం

అరకులోయ రూరల్: సుంకరమెట్ట పంచాయతీ కేంద్రంలో ఆదివారం జరిగే వారపు సంతలో పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఏడీ అశ్వత్థామ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువులకు పరీక్షలు చేసి, పాడి రైతులకు ఉచితంగా మందులు అందజేస్తామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.